క్లుప్తంగా

చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మంద కమలాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ సూపరింటిండెంట్ శ్రవణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు యశ్వంత్, సిద్ధూ, రిషి, వినయ్, తరుణ్, నాగ తేజ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న బూర వెంకటేశ్వర్లు

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జనరల్ ఆస్పత్రి వద్ద ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు ఎండీ పాషా, మహిళా నాయకురాలు హేమలత, జేఏసీ నాయకులు రామారావు, నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, రమాకాంత్, క్రాంతి, సతీష్, అనిల్, నవీన్, సందీప్, జానకి రాములు, భరత్, వీరేష్, మధు పాల్గొన్నారు.

మహిళలకు వైద్యశిబిరం

అర్వపల్లి : స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొమ్మాలలోని పల్లె దవాఖానలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అనంతుల సరస్వతి, ఆశా కార్యకర్త వెన్నమళ్ల రోజ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి : మహిళలకు సమగ్ర వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లింగమూర్తి తెలిపారు. శుక్రవారం వెంపటిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశిబిరం నిర్వహించి మాట్లాడారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వైష్ణవి, డాక్టర్ అర్చన, డాక్టర్ సరళ, డాక్టర్ కిరీటి, డాక్టర్ మానిక రాథోడ్, డాక్టర్ మధుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ



అభినందిస్తున్న రామ్మూర్తి, యాజమాన్యం

సూర్యాపేటటౌన్ : ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించిన ఐకిడో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమన్ షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే దూ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాల బాలికల కటాఫ్ విభాగంలో అక్షర(గోల్డ్), నిత్య(సిల్వర్), జె.రిషికృష్ణ(గోల్డ్), యోగా నంద్ (గోల్డ్), జి.జగన్నాథ్ సాయి(గోల్డ్), డి.ఆదిత్య(గోల్డ్), జాను (సిల్వర్) పతకాలు పొందారు. పోటీల్లో గెలుపొందిన వారికి శుక్రవారం స్థానిక బేబీమూన్ పాఠశాలలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామ్మూర్తియాదవ్, పాఠశాల కరస్పాండెంట్ చిలు ముల శ్రీనివాస్‌రెడ్డిలు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు జె.వి.రమణ(చిన్న), ఎం.రిషికేష్, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



జాజిరెడ్డిగూడెంలో పతకాలతో విజేతలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలలో 14, 17 ఏళ్ల విభాగాల్లో విజేతలను ఎంఈఓ బి.బాలునాయక్ శుక్రవారం ప్రకటించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి రిటైర్డు టీచర్ సుతారపు కిష్టయ్య జ్ఞాపకార్థం షీల్డులు, పతకాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, ఎంఎన్ఓ ప్రభాకర్, సుతారపు అనిల్, పీడీలు మల్లేష్, సైదులు, బింగి కృష్ణమూర్తి, కోమటి సోమయ్య, మాదగాని శ్రీను, బోయపల్లి వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



మినీ గురుకులాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలెక్టర్

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

చివ్వెంల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న స్వస్థ్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నప్పుడు ఎనీమియా సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్‌వాడీల ద్వారా ప్రత్యేక పోషకాహారం అందే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవాలు జరిగేలా క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం గిరిజన బాలికల మినీగురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను తెలుగు సబ్జెక్టు చదివించారు. హాస్టల్‌లో వసతులు, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ్ మాసం –2025 కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సంతోష్ కుమార్, సీడీపీఓ శ్రీవాణి, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

యూరియా అందించడంలో మోదీ విఫలం

- ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : రైతులకు యూరియా అందించడంలో ప్రధాని నరేంద్రమోదీ ఘోరంగా విఫలమయ్యారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరాకు ఆటంకం కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, భూరెడ్డి సంజీవరెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, పసుల అశోక్‌యాదవ్, బత్తుల నాగమల్లు, గుగులోతు కృష్ణ పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండర్ –14, అండర్–17 బాలబాలికలకు నిర్వహించిన ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడలకు సహకరించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రత, పచ్చదనమే లక్ష్యంగా పనులు



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి

- మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంగా మార్చే లక్ష్యంతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్త బస్టాండ్ పరిసరాల్లో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్త వేయకుండా తడి చెత్త – పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.కిరణ్, డిప్యూటీ ఇంజనీర్ సత్యారావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉయ్యాల సోమయ్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య

సూర్యాపేటటౌన్ : జిల్లా పోలీస్ శాఖ షీటీమ్స్ ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు మరింత భద్రత కల్పిస్తోందని, బాలికలు ధైర్యంగా ఉండాలని పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థినులు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. చదువుల పట్ల శ్రద్ధ వహించి, పోటీ తత్వంతో చదువుకోవాలని అన్నారు. సైబర్ మోసాలు, ర్యాగింగ్, మాదకద్రవ్యాల గురించి వివరించి, వాటి నిర్మూలనలో విద్యార్థినులు ప్రధాన భూమిక పోషించాలని, టెక్నాలజీని అభివృద్ధి కోసం వాడాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఏడుకొండలు, పీసీ రమేష్, హాస్టల్ వార్డెన్ వాణిజ్యోత్స్న పాల్గొన్నారు.

పోలీసుల తీరును నిరసిస్తూ రాస్తారోకో



కోర్టు ఎదుట రహదారిపై రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నవారిపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ శుక్రవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి, రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, న్యాయవాదులు నల్లకుంట్ల అయోధ్య, గుంటూరు మధు, బాణాల విజయ్ కుమార్, మోదుగు వెంకట్ రెడ్డి, అనంతకుమార్, నారాయణ, పత్తిపాక శ్రీనివాస్, మాంద్ర మల్లయ్య, గోపగాని శ్రీను, అనంతుల సందీప్ కుమార్, కాసం సరిత, ఎం.కిశోర్, రవికుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



పెన్‌పహాడ్ : అనాజీపురంలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

పెన్‌పహాడ్ : పేదలకు ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం అనాజీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మార్కెట్ డైరెక్టర్‌లు మిడిమేలపు దామోదర్‌రెడ్డి, అర్తి కేశవులు, కర్నాకర్‌రెడ్డి, అనుములపురి శ్రీలత, కొండేటి భిక్షంరెడ్డి, చెన్ను భరత్‌రెడ్డి, శివనాయక్, వంశీ, చెన్ను కృష్ణారెడ్డి, మేరిగ లచ్చయ్య, మట్టపల్లి ఉమ, మట్టపల్లి వెంకటనర్సు, ఎస్కే ముస్తఫా, నాంపల్లి సైదులు, నూకల జానయ్య, నాగయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

విడతల వారీగా అర్హులందరికీ ఇళ్లు

అర్వపల్లి : విడతల వారీగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయని మండల కాంగ్రెస్ నాయకుడు దల్వాయి శ్రీధర్ అన్నారు. కుంచమర్తి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ పూజ, మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర, ఉగ్గం లింగరాజు, బ్రహ్మదేవర వెంకటేశ్వర్లు, గుండ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, జీపీఓ మారం సంతోష్‌రెడ్డి, కందుకూరి సైదులు, మనిమద్దె జానకిరాములు, ఎస్‌కె.బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి



మాట్లాడుతున్న మాచర్ల భారతి

సూర్యాపేట అర్బన్ : మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాల అమలు కోసం ఉద్యమించాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేటలోని ఎంవీఎన్ భవనంలో ఆ సంఘం జిల్లాస్థాయి మహిళా శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయటంలో నరేంద్ర మోదీ సర్కారుకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశంలో ఏదో ఒక చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు టి వెంకటచంద్ర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి రాష్ట్ర కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ జూలకంటి విజయలక్ష్మి, సభ్యులు బచ్చలకూరి మంగమ్మ, సురభి లక్ష్మి, కోట సృజన, నెమ్మాది లక్ష్మి, పాల్వాయి కవిత, యానాల సుశీల, పారిజాతం యల్లమ్మ, యశోద, ఐలమ్మ, ధనమ్మ, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సూర్యాపేట : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘం నాయకులు



మద్దిరాల : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సామేల్



అర్వపల్లి : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, అధికారులు



పెన్‌పహాడ్ : అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

సూర్యాపేట : సూర్యాపేట మండల పరిధిలోని 56 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస గౌడ్, ఎంపీడీఓ బాలకృష్ణ హాజరై ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో కందిబండ శ్రవణ్, సెక్టోరియల్ ఆఫీసర్ ఎర్రంశెట్టి రాంబాబు, దేవరశెట్టి జనార్దన్, గోలి పద్మ, పాపయ్య, జెల్ల ప్రసాద్, యతిపతి రావు, యాకయ్య, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, సంఘ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం రామచంద్రపురంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, గుడిపాటి సైదులు, పచ్చిపాల సుమతీ వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, కృష్ణమూర్తి, సురేష్‌గౌడ్, ఎల్లు అశోక్‌రెడ్డి, చామకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దండుగుల యల్లయ్య, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు కె.ప్రభాకర్, జి.ఇందిర, బి.స్వరూపరాణి, మండల ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.విజయలక్ష్మి, కె.వీరయ్య, నిర్మల కుమారి, కాల్‌రాం, మల్లిక, రెహానాబేగం, ఎస్.వెంకటేశ్వర్లు, వి.యాదగిరి, కరుణ, ఎస్.శేఖర్, ప్రశాంతి, మాధవి, స్వప్నమేరి, సుకన్య, మంగమ్మలను శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలు నాయక్, ఎంఎన్ఓ కుంభం ప్రభాకర్, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, హెచ్ఎంలు బి.శేఖర్, నర్సింహాచారి, గోవర్ధన్‌రెడ్డి, నాగరాణి, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 20మందిని శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నెమ్మికల్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఎంఈఓ ధారాసింగ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి, దండు మైసమ్మ ఆలయ అభివృద్ధి చైర్మన్ కర్ణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ జానయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీపాద ఉపేందర్‌లతోపాటు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 17మంది ఉపాధ్యాయులను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, అంజయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధ్యాల వినోద్, నల్లా శ్రీనివాసు, హెచ్ఎంలు వెంకన్న, జమాల్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు జి.ఉషారాణి, విఘ్నేశ్వరి, సుజాత, నరేందర్, కల్పన, కార్తీక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సునీత, అస్ర ఫర్వీన్, నాగేశ్వరి, వెంకట్, రాములు, ధనలక్ష్మి, ఉమారాణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంఈఓ బోయిని లింగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుధీర్‌రెడ్డి, వెంకటమల్లు, రవీందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండలంలో ఎంపికైన 25మంది ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కళారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



చివ్వెంల : సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

నాగారం : విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పసునూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు గతేడాది ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని, ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌ఐ ఐలయ్య, ప్రిన్సిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ బాలరాజు, ఉపాధ్యాయులు రవి, సోమసుందర్, లింగరాజు, కృష్ణ, నాగరాజు, వీరన్న, అశోక్, నరేష్, లింగయ్య, మహేష్, సాధన, రాధ, సుమారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని కోటపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐ వాసా విశ్వేశ్వరరావు శుక్రవారం క్రీడాదుస్తులను అందించారు. వాసా విశ్వేశ్వరరావు 120 మంది విద్యార్థులకు రూ.50వేల విలువ చేసే క్రీడాదుస్తులను సమకూర్చగా రిటైర్డు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణయ్యతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుల్లయ్య, కె.గురవ్వయ్య, నూనె యుగంధర్, రమాకాంత్, అరుణ, సౌజన్య, శంకర్, ఫరూక్, సైదులు, రేణుక, పీఈటీ సైదులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని పాఠశాలలో..

ఆత్మకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బత్తుల దామోదర్‌రెడ్డి, తంగెళ్ల సైదిరెడ్డిలు శుక్రవారం రూ.12వేల విలువ గల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయుడు తల్లాడ కృష్ణమూర్తి 10 మంది విద్యార్థులకు కావాల్సిన క్రీడా దుస్తుల కోసం రూ.6వేలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి శ్రవణ్ కుమార్, పి.శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోటపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దుస్తులతో విద్యార్థులు

తప్పుడు ప్రచారం చేయొద్దు

సూర్యాపేటటౌన్ : సోషల్ మీడియాలో ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని రూరల్ సీఐ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు దెబ్బతీస్తున్నారని వచ్చిన ఫిర్యాదుపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామరస్యంగా ఉండాలని, ఎలాంటి విభేదాలకు పోవద్దని సూచించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మద్దిరాల : వరి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని ఏఓ అనిషారూహి అన్నారు. శుక్రవారం చిన్ననెమిల, ముకుందాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో శాస్త్రవేత్తలతో కలిసి పలువురు రైతుల వరిపొలాలను పరిశీలించారు. రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వి.శ్రీధర్, ఏ.రాములమ్మ, కుతుబుద్దీన్, ఏఈఓలు మనోహర్, అయేషా పాల్గొన్నారు.

నూతనకల్ : రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దిర్శనపల్లి, తాళ్లసింగారం, యడవెల్లి, పెదనెమిల గ్రామాల్లో వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాములమ్మ, మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, ఏఈఓలు ఎల్. సాయిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశం నంబర్ వన్

తుంగతుర్తి : దేశాన్ని ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బండరామారంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడ్డం ఉప్పలయ్య, సత్యనారాయణ, లింగస్వామి, వెంకటేశ్వర్లు, కత్తుల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అతివేగం ప్రమాదకరం

మద్దిరాల : వాహనదారులు అతివేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ఎస్‌ఐ వీరన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పోలింగ్

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండలంలోని అనాజీపురం పీఎంశ్రీ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య స్ఫూర్తి పట్ల అవగాహన కలిగించేందుకు స్కూల్, కాలేజ్ స్థాయిలో మాక్ ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, వైస్ ప్రిన్సిపాల్ గురుచరణ్, గుర్రాల సోమయ్య, సంపత్‌కుమార్, వీరారెడ్డి, సూర్యగౌడ్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

నాగారం : నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మంజూరైన హైమాస్ట్ లైట్లను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీర్, లైన్‌మెన్ దిగోజు విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరి వెంకటయ్య, రామరత్నం, మల్లేపాక రవీందర్, దుర్గయ్య, మామిడి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనానికి స్థలం వితరణ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్‌లో ప్రస్తుత గ్రామ పంచాయతీ భవనం పక్కనే నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి గ్రామానికి చెందిన దొంగరి మహేందర్ శుక్రవారం స్థలాన్ని విరాళంగా అందజేశారు. శుక్రవారం డీపీఓ యాదగిరికి స్థలం డాక్యుమెంట్లను అందజేశారు.